

ఆంధ్రజ్యోతి HANUMAKONDA CITY
బుధవారం 24 జనవరి 2024
హనుమకొండ సిటీ
• హనుమకొండ • కాజీపేట • హసన్‌పర్తి • ఐనవోలు • ధర్మసాగర్ • వేలేరు


# విలువిద్య పోటీలలో డీపీఎస్ విద్యార్థి ప్రతిభ

ధర్మసాగర్, జనవరి 23: విలు విద్య పోటీలలో డీపీఎస్ విద్యార్థిని చల్లా దిశారెడ్డి ప్రతిభను కనబరిచినట్టు పాఠశాల చైర్మన్ రవికిరణ్‌రెడ్డి ప్రకటనలో మంగళవారం తెలిపారు. కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌లో జాతీయ స్థాయి అండర్-10 బాలబాలికల విభాగంలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మూడోతరగతి విద్యార్థిని దిశారెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం కైవసం చేసుకుని సిల్వర్ మెడల్‌ను సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంజుమోల్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.